నవోదయలో 9 మరియు 11 వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు నవంబర్ 7వరకు పొడిగింపు

విశాలాంధ్ర - తిరుపతి : జాతీయ స్థాయిలో జవహర్ నవోదయ విద్యాలయల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 9వ మరియు 11వ తరగతి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తుకు చివరి గడువు నవంబరు 7వరకు ఉంటుందని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ యస్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు.9వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని,11వ తరగతి కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.పై తరగతులకు దరఖాస్తు చేసుకొనుటకు గాను 2023 - 24 విద్యా సంవత్సరం నందు ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న బాల ,బాలికలు అర్హులని తెలిపారు. ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2009 మే 1 నుంచి 2011 జూలై 31 మధ్య జన్మించిన వారై ఉండాలని, ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2007 జూన్ 1 నుండి 2009 జూలై 31 మధ్యన జన్మించిన వారై ఉండాలని, పరీక్షా తేదీ 10 ఫిబ్రవరి 2024న ఉంటుందన్నారు.మరిన్ని వివరాలకు 8688888802/ 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

జనాభా విద్య విభాగమును నిర్వీర్యం చేసిన ఎస్వీయూ ఉన్నతాధికారులు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జనాభా విద్య విభాగంలో ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఆ విభాగం కు లేకుండా చేసిన ఎస్వీయూ ఉన్నతాధికారులు ఉమెన్ స్టడీస్ సబ్జెక్టును పాపులేషన్‌లో విలీనం చేయడం వల్ల పాపులేషన్ లో పూర్తిగా ఉద్యోగాలు లేకుండా చేశారు .ఈ విభాగం 1973 సంవత్సరంలో ఏర్పడినది అప్పట్నుంచి కొన్ని వేల మందికి విద్యా ఉపాధిని అందించిన విభాగం ఈ విభాగంలో మొత్తం 110 పిహెచ్డీలు చేశారు ఈ సంవత్సరంలో విభాగపు సన్నోత్సవాలు కూడా జరుపుకుంది అయితే 2009లో ఏర్పడిన ఉమెన్ స్టడీస్ ను ఈ విభాగంలో విలీనం చేయడం ద్వారా ఉన్న పోస్టులను ఆయుభాగముకే కేటాయించి పాపులేషన్కు అన్యాయం చేశారు. అయితే ఉమెన్ స్టడీస్ కు యుజిసి అప్రూవల్ కూడా లేదు అది ఒక ఎక్స్టెన్షన్ ప్రోగ్రాం మాత్రమే యూజీసీ గుర్తింపు లేని సబ్జెక్టుకు ఎస్వీయూ ఉన్నతాధికారులు పోస్టుల కేటాయించడం ఎంతవరకు సమంజసం. పాపులేషన్ విభాగం శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో తప్ప ఆంధ్రప్రదేశ్లో మరి ఎక్కడ లేదు. రాబోవు నోటిఫికేషన్ లో ఈ పోస్టులను పాపులేషన్‌లో పిహెచ్డి చేసిన వాళ్లకే కేటాయించాలని అక్కడ విద్యార్థులు కోరుతున్నారు.

మాజీ ఐఏఎస్ ఆఫీసర్‌ని కలిసిన ఐటీడీపీ గోపాలకృష్ణ

విశాలాంధ్ర - పెళ్లకూరు : ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సమావేశం నెల్లూరు సిటీ మాజీ మంత్రివర్యులు నారాయణ ఆఫీస్ వద్ద జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ ఆఫీసర్ కృష్ణయ్య పాల్గొన్నారు. కృష్ణయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం సోషల్ మీడియా చాలా కష్టపడాలని ఎక్కువ ప్రజా దరణ తెలుగుదేశం పార్టీకి ఉంది సోషల్ మీడియా ఇంకొంత కష్టప డితే సూళ్లూరుపేటలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేయడం ఖాయ మని ఐఏఎస్ ఆఫీసర్ మాజీ ఏపీఐఐసి చైర్మన్ కృష్ణయ్య తెలియ జేశారు. పెళ్లకూరు మండలానికి సోషల్ మీడియా ఐటీడీపీ చెందిన గోపాలకృష్ణ 2024 లో ఎన్నికల పసుపు జెండా ఎగరడం ఖాయమని పెళ్లకూరు మండలంలో అధిక మెజారిటీ వస్తుందని గోపాలకృష్ణ తెలియజేశారు.

జంతువధశాల చేపల మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్, మాజీ సర్పంచ్ చిన్నా ,యువజన అధ్యక్షుడు వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు నాయకులు వరదయ్యపాలెం పంచాయతీలో నూతనంగా జంతువధసాల చేపల మార్కెట్ నిర్మాణానికి గోవర్ధనపురం పాముల కాలువ సమీపంలో సోమవారం భూమిపూజ శాస్త్రోక్తంగా జరిగింది. రూ పది లక్షల పంచాయతీ నిధులతో జంతువధశాల నిర్మాణానికి ఈఓ బసిరెడ్డి యువజన అధ్యక్షుడు వినోద్ యాదవ్ రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ ఆధ్వర్యంలో జరిగిన శంఖు స్థాపన కార్యక్రమానికి జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు ఎంపీపీ భర్త దామోదర్ రెడ్డి సర్పంచ్ జ్యోతి మాజీ సర్పంచ్ చిన్నా తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొని భూమి పూజ చేసారు.ఎన్నో ఏళ్ల తర్వాత జంతువధశాల కు స్థలం, భవన నిర్మాణం చేపట్టడానికి కృషి చేసిన ఈఓ, ప్రజాప్రతినిధులుకు స్థానిక ప్రజలు మాంసం, చేపల విక్రయ దారులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొప్పన చంద్రబాబు (చిన్ని) వార్డు సభ్యులు మునిభూషణమ్మ కల్లూరు మోహన్ పాల్గొన్నారు.

పోలీసులచే శ్రీసిటీలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర- వరదయ్యపాలెం : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని శ్రీసిటీ ఫౌండేషన్, నెల్లూరు రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో శ్రీసిటీ పోలీసులు స్థానిక బిజినెస్ సెంటర్‌లో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శ్రీసిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జగదీష్ నాయక్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్ నాయక్ మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సులో పోలీసుల పాత్ర, వారి త్యాగాల గురించి తెలియచేశారు. ప్రజారోగ్య ప్రాముఖ్యత దృష్ట్యా శ్రీసిటీ యాజమాన్యం సహకారంతో ప్రతి ఏడాది రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, శ్రీసిటీ పరిశ్రమల ఉద్యోగులు, విద్యార్థులు, పరిసర గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలిపారు.సమాజ శ్రేయస్సులో పోలీసుల పాత్ర, త్యాగాలు వెలకట్టలేనిదంటూ శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో వ్యాఖ్యానించారు. టెక్నాలజీ పరంగా వైద్యరంగం ఎంతో అభివృద్ధి సాధిస్తున్నా, రక్తానికి సంబంధించి ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేవన్నారు. అత్యవసర సమయాలలో రోగులను బ్రతికించడంలో రక్తదానం అత్యంత కీలకం అని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ప్రజలలో అవగాహన పెంచి, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏటా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్న శ్రీసిటీ పోలీసులను ఆయన అభినందించారు. నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పీఆర్వో మధుసూధనరావు, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ శిబిరం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎక్సలెంట్ ఫార్మా సైన్స్, వెర్మీరెన్ ఇండియా రిహాబ్, కోల్‌గేట్ పామోలివ్, ఫాక్స్‌కాన్, హుటామాకి-పిపిఎల్ పరిశ్రమల ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, శ్రీసిటీ సెక్యూరిటీ సిబ్బంది, పరిసర గ్రామాల ప్రజలతో సహా 100 మందికి పైగా రక్తదానం చేశారు. శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) రమేష్ కుమార్, సెక్యూరిటీ చీఫ్ రమేష్, శ్రీసిటీ సీఐ భాస్కర్, ఎస్సై అరుణ్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ జట్టుకు గీతాంజలి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర -చిన్నగొట్టిగల్లు : అన్నమయ్య జిల్లాలో ఈనెల 18,19వ తేదీలలో జరిగిన సబ్ జూనియర్ షూటింగ్ బాల్ విభాగంలో గీతాంజలి హై స్కూల్ కి చెందిన ఏడవ తరగతి విద్యార్థినిలు కె.నేహా, కె.లాస్య ప్రియ లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.గిరి కుమార్ రెడ్డి గారు,ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులను అభినందిస్తూ వారికి సరైన మార్గదర్శకాలను అందించిన పాఠశాల వ్యాయామ శిక్షకుడైన కృష్ణమూర్తికి కూడా అభినందనలు తెలియజేశారు.

టాస్క్ ఫోర్సులో ఆయుధ పూజ : రక్త దాన శిబిరం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి కపిలతీర్థం సమీపంలోని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో సోమవారం ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఎర్రచందనం పరిరక్షణలో భాగంగా ఉపయోగించే ఆయుధాలు, వాహనాలకు, పోలీసు స్టేషన్, కార్యాలయానికి పూజలు చేశారు. గన్ లు, తుపాకులు నిల్వ ఉంచే స్టోర్ రూమ్ లో దుర్గామాతకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఇందులో డీఎస్పీ చెంచుబాబు పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ఐలు, కూంబింగ్ లో పాల్గొనే సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం చేసిన ఎస్పీ చక్రవర్తి పోలీసుల అమర వీరుల దినోత్సవాల్లో భాగంగా టాస్క్ ఫోర్సు సిబ్బంది రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచుబాబు పాల్గొనగా ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి ఏర్పాట్లు చేపట్టారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఎఫ్ఎల్సి ప్రక్రియ సజావుగా సాగుతోంది : కలెక్టర్

విశాలాంధ్ర- రేణిగుంట : ఎన్నికల ప్రక్రియ లో వినియోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు పూర్తి స్థాయిలో పకడ్బందీగా తనిఖీ చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్సి) ప్రక్రియ సజావుగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి తెలిపారు.సోమవారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌస్ గోడౌన్ నందు భద్ర పరచబడిన ఓటింగ్ యంత్రాల గోడౌన్లో ఈవీఎంల తనిఖీ ఎఫ్ఎల్సి ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవిఎం ల తనిఖీ చేసిన వివరాలను సంబంధిత బెల్ ఇంజనీర్లను, ఈవిఎం నోడల్ అధికారిని అడిగి తెలుసుకుని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఈవిఎంల ఎఫ్ఎల్సి ప్రక్రియ పకడ్బందీగా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.ఈ వి ఎం గోడౌన్ వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలనీ ఆదేశించారు. ఈవిఎం గోడౌన్ లోనికి సెల్ ఫోన్ ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని, లోనికి వెళ్లేటప్పుడు రిజిస్టర్ లో సంతకం తప్పనిసరి అని, నిబంధనల మేరకు రిజిస్టర్లు నిర్వహణ, భద్రత సిబ్బంది పర్యవేక్షణ నిరంతరం ఉండాలని సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఈవిఎం నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, ఎలక్షన్ డిటి జీవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి మనోహరాచారి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల నుండీ గేట్ వసూలు చేసిన కాంట్రాక్టర్‌ను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - తిరుపతి : గెజిట్ కు వ్యతిరేకం గా వీధి వ్యాపారుల నుండీ గేట్ వసూలు చేసిన కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కె. రాధాకృష్ణ డిమాండ్ చేశారు.సోమవారం ఉదయం 11 గంటలకు వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని వీధి వ్యాపారుల సంఘం (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఛలో కార్పొరేషన్ కార్యాలయం కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ, వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సర్దార్ శివకుమార్‌లు పాల్గొన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాధాకృష్ణ మాట్లాడుతూ నగరంలో వీధి వ్యాపారులు 5వేల మందికి పైగా ఉన్నారని అన్నారు. వీరందరి నుండీ మునిసిపల్ కార్పొరేషన్ గెజిట్ కు వ్యతిరేకంగా వీధి వ్యాపారుల నుండి అక్రమంగా గేట్ వసూలు చేస్తున్న వారిపై, కాంట్రాక్టర్ కి సపోర్ట్ చేస్తున్న మున్సిపల్ అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌ని కోరారు. బొంతాలమ్మా గుడి దగ్గర పెండింగ్లో ఉన్న మార్కెట్లను పూర్తి చేసి వీధి వ్యాపారులకి కేటాయించాలని డిమాండ్ చేశారు. విజయవాడ విశాఖపట్నం తరహాలో నైట్ ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయాలని కోరారు. వీధి వ్యాపారుల సంఘం జిల్లా కార్యదర్శి సర్దార్ శివకుమార్ మాట్లాడుతూ డిసిసి బ్యాంకు అన్నమయ్య బ్రాంచ్ నందు పెండింగ్లో ఉన్న 20 వేల రూపాయల రుణాలు మంజూరు చేయాలనీ నగరం లో వీధి వ్యాపారుల సమగ్ర సర్వే నిర్వహించి ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి ఎస్ డి రవి, జిల్లా సహాయ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు శ్రీనివాసులు, గుజిరి వ్యాపారుల సంఘం ప్రధాన కార్యదర్శి అల్ల బక్షు, వీధి వ్యాపారుల సంఘం నగర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సుధాకర్, సరిత,శేఖర్,కాంచనమ్మ, తులసి, మీనా, పెంచలమ్మ, గీతమ్మ,వేల్మలై,సంజీవయ్య,రామ్ మూర్తి, అహ్మద్ బాషా, రూప తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు గ్యారెంటీని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

టీడీపీ శ్రేణులకు మాజీ కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : నవంబర్ ఒకటవ తేదీ నుండి నిర.వహించనున్న భవిష్యత్తుకు గ్యారెంటీ కార్రక్రమాన్ని సక్సెస్ చేయాలని టీడీపీ శ్రేణులకు మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, నియోజకవర్గ పరిశీలకులు పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరులోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని చంద్రబాబు నాయుడుని రిమాండ్ కు పంపి జగన్ ప్రభుత్వం సైకో ఆనందం పొందుతోందన్నారు. అక్రమంగా రిమాండ్ కు పంపడంతో భువనేశ్వరమ్మ, బ్రాహ్మణి బయటకు వచ్చి తిరుగుతున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వం చేయనున్న సంక్షేమాలపై మహానాడు రోజున మినీ మ్యానిఫెస్టోని ను విడుదల చేశారన్నారు. నవంబర్ ఒకటవ తేది నుండి భవిషత్ కి గ్యారెంటీ కార్యక్రమంతో నియోజకవర్గంలోని ప్రతి గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను, మన నాయకుడు చేయబోయే అభివృద్ధి సంక్షేమాలను ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు, పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, పాదర్తి కోటేశ్వర రెడ్డి,కజిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి, రాధా రెడ్డి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ ఇంకుడు గుంత వల్ల ప్రయోజనం ఏమిటో?

విశాలాంధ్ర- సత్యవేడు:సత్యవేడు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతను నిర్మించారు.67 వేల రూపాయలు అంచనా వ్యయంతో వర్షపు నీటి ఇంకుడు గుంతను నిర్మించడం జరిగింది. మరి ఈ ఇంకుడు గుంత వల్ల ప్రయోజనం ఏమిటో అన్నది బోధ పడడం లేదు.సాధారణంగా వర్షపు నీరు,వరద నీరు పల్లపు ప్రాంతంలోకి వెళుతుంది అనేది అందరికీ తెలిసింది.పలుమార్గాలు నుంచి వచ్చే వర్షపు నీరు ఎక్కడ కలుస్తుందో గుర్తించి అటువంటి చోట ఇంకుడు గుంత తవ్వితే ప్రయోజనం ఉందనుటలో సందేహం లేదు.కానీ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో తవ్వి నిర్మించిన ఇంకుడు గుంత వల్ల ఎటువంటి ప్రయోజనం లేదంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఇక్కడ గుంత తీసి అందులో కంకర,ఇసుకను పోసి దాని చుట్టూ పిట్ట గోడను నిర్మించారు.దీంతోపాటు కేవలం ఉపాధి కార్యాలయ భవనం నుంచి పడే వర్షపు నీరు ఇంకుడు గుంతలోకి వెళ్లడానికి అనువుగా పైపులను ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలోనే పైపులకు అనుసంధానంగా రెండు చిన్నపాటి తొట్టెలను నిర్మించడం జరిగింది. అయితే కేవలం ఉపాధి కార్యాలయం భవనం నుంచి జాలువారే వర్షపు నీరు మాత్రమే నేరుగా ఇంకుడు గుంతలోకి ప్రవేశిస్తుంది తప్ప మరే ఇతర మార్గాల నుంచి వెళ్లే వర్షపు నీరు ఇంకుడు గుంతలోకి వెళ్లేందుకు ఎటువంటి మార్గం లేదు.పైగా భవిష్యత్తులో పైపులకు అనుసంధానంగా నిర్మించిన చిన్న తొట్టెలు మట్టితో చెత్తతో నిండిన పక్షంలో ఉపాధి కార్యాలయం భవనం నుంచి జాలవారే వర్షపు నీరు కూడా ఇంకుడు గుంతలోకి వెళ్లే పరిస్థితి ఉండదన్న అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది. మరి సత్యవేడు ఉపాధి హామీ అధికారులు నామమాత్రంగా ప్రయోజనాలు ఉండే ఇటువంటి ఇంకుడు గుంతలు వేల రూపాయలు వెచ్చించి నిర్మించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దీనిపై అధికారులు స్పందించి ఎక్కడపడితే అక్కడ ఇంకుడు గుంతలు నిర్మించకుండా బహుళ ప్రయోజనాలు ఉండేటట్లు సరైన స్థలాన్ని ఎంపిక చేయడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

విద్యార్థుల మానసిక శారీరక ఆరోగ్యం కోసమే

జగనన్న గోరుముద్ద:ఎంపిపి

విశాలాంధ్ర - చంద్రగిరి: విద్యార్థుల మానసిక శారీరక ఆరోగ్యం కోసం జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మానసిక ఆరోగ్యంతో పాటు, శారీరక ఎదుగుదల కోసం పౌష్టిక ఆహారం అందివ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా నాణ్యమైన వంట పాత్రలను ఎంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా చంద్రగిరి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చంద్రగిరి మండల అధ్యక్షులు హేమేంద్ర కుమార్ రెడ్డి చేతుల మీదుగా వంట పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందివ్వాలన్న మన ముఖ్యమంత్రి ఆశయం నెరవేరాలంటే పాఠశాలలో "జగనన్న గోరుముద్ద" కార్యక్రమం సక్రమంగా నిర్వహించే బాధ్యత ప్రధానోపాధ్యాయులందరి భుజస్కందాలపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ బాబు, చంద్రగిరి మండల తహసిల్దార్ శిరీష,మండల విద్యాశాఖ అధికారులు ఎస్.లలిత కుమారి, భాస్కర్ బాబు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ కుటుంబాన్ని ఆదుకోండి

-మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఇటీవల పని ఒత్తిడి కారణంగా మృతి చెందిన డ్రైవర్ బత్తల రాంబాబు కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్ వడ్డెర డిమాండు చేశారు. మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో సూపర్ వైజరు మారయ్యను కలసి వినతిపత్రం సమర్పించారు. ఆర్టీసీ డిపోలో కార్మికుల సమస్యలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోలో ఉద్యోగులపై తీవ్రమైన పనిభారం మోపుతున్నారన్నారు. ఆర్టీసీ డ్రైవరు బత్తల రాంబాబు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. అయినా అతనికి సెలవులు మంజూరు చేయకుండా డిపో యాజమాన్యం పనిభారం మోపారన్నారు. పని ఒత్తిడి తట్టుకోలేక రాంబాబు మృతి చెందాడన్నారు. గతంలో కూడా ఈ డిపోలో ఇలాంటి సంఘటనలు జరిగాయన్నారు. అయినా అధికారులు తమ తీరును మార్చుకోక పోవడం బాధాకరమన్నారు. పని ఒత్తిడితో అకాల మరణం చెందిన బత్తల రాంబాబు కుటుంబాన్ని ఆర్టీసీ అధికారులు వెంటనే ఆదుకోక పోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా సూపర్ వైజరు మారయ్య మాట్లాడుతూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బత్తల రాంబాబు కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌తిరుపతి జిల్లా ఇంచార్జ్ లు వెంబడి రాధాకృష్ణ, పులి కుంట్ల గోపి మాదిగ, తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు సూరిపాక వాసుదేవరావు, నరేష్, మహేష్, ప్రసాద్, రవి తదితరులు పాల్గొన్నారు.

సేబ్‌అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : షార్ పరిసర ప్రాంతాలలో మరియు లేబర్ కాలనీ, కన్స్ట్రక్షన్ వర్క్ క్యాంప్ కాలనీ, శబరి కాలనీ, కాలనీలలో అనుమానిత ప్రాంతంలో, షాపులలో తనిఖీలు నిర్వహించి దాడులు చేయడం జరిగింది తనిఖీలలో ఎలాంటి గంజాయి కానీ మత్తు పదార్థాలు గాని కనుగొనబడలేదని పై కాలనీలలో నివాసం ఉంటున్న ప్రజలను విచారించగా ప్రస్తుతం ఇక్కడ ఎవరు కూడా గంజాయి అమ్మడంగాని సేవించుట కానీ లేదన్నారు. ఆటకానితిప్ప ప్రాంతం నందు గల రోడ్డు వైపునగల షాప్‌లలో మరియు కూల్ డ్రింక్ షాప్‌లలో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి మత్తు పదార్థాలు కనుగొనబడలేదు.ఆటకానితిప్ప ప్రజలను మరియు మహిళా పోలీసు వాలంటీర్లను విచారించగా ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఎవరు కూడా గంజాయి అమ్మకాలు, గంజాయి సేవించుట గాని లేవని తెలిపారు. సదరు ప్రాంతంలో నిఘా ఉంచి తరచుగా దాడులు నిర్వహించి గంజాయి నేరములను అరికట్టుటకు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సూళ్లూరుపేట ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ తెలిపారు.

ఆర్డిఓ "స్పందన"కు 15 వినతులు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: ఇప్పటి వరకు జరిగిన "స్పందన" కార్యక్రమాలకు భిన్నంగా తిరుపతి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డిఓ) నిశాంత్ రెడ్డి ఈ సోమవారం తన పరిధిలోని ప్రజల నుండి స్పందన కార్యక్రమానికి వినతులు స్వీకరించి హ్యాట్సాఫ్ అనిపించారు. మొత్తం 15 వినతులు అందాయని, త్వరగా పరిష్కరించాలని ఆర్డీవో నిశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి ఆర్.డి.ఓ వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో అందిన రెవెన్యూ అంశాలను, అర్జీలను ఆన్ లైన్ చేసి త్వరగా అర్ధవంత పరిష్కారం చూపాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని ఆర్‌డిఓ కార్యాలయ అధికారులను, సిబ్బందిని ఆర్డిఓ ఆదేశించారు.

స్పందన కార్యక్రమంలో 68 ఫిర్యాదులు

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో 'స్పందన' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసు కొని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా ఎస్పీ కార్యాలయానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 68 మంది వారి సమస్యలను స్పందన ద్వారా విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్ రావు అడ్మిన్, విమల కుమారి క్రైమ్ వారు పాల్గొన్నారు.

కనెక్టివిటీ రోడ్డు పనుల పరిశీలన

- డెప్యూటీ మేయర్ అభినయ్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధులతో నిర్మిస్తున్న నెహ్రూ మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ కనెక్టివిటీ రోడ్డు నిర్మాణ పనులను డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి సోమవారం పరిశీలించారు. తిరుపతి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడే చర్యల్లో భాగంగా అలిపిరి రోడ్డు, మున్సిపల్ హై స్కూల్ గ్రౌండ్ నుంచి సింగాలగుంట, గిరిపురం, చెన్నారెడ్డి కాలనీ, ఓల్డ్ మెటర్నటీ హాస్పిటల్ రోడ్డును కలుపుతూ నిర్మిస్తున్న కనెక్టివిటీ రోడ్డు నిర్మాణ పనులను డెప్యూటీ మేయర్ పరిశీలించి ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ పర్యటనలో గంగమ్మ గుడి చైర్మన్ కట్ట గోపియాదవ్, బస్వా బాల సుబ్రమణ్యం, ముఖేష్, కల్లుపల్లి సురేంద్ర రెడ్డి, కందాటి గిరిబాబు, పలువురు వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: నాయుడుపేట మల్లం జంక్షన్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పుదూరు ఎంపీటీసీ కంచి నరసమ్మ భర్త దయానందం మృతి చెందాడు. వివరాల మేరకు వైకాపా నాయకుడు కంచి దయానందం పుదూరు గ్రామం నుంచి నాయుడుపేట పట్టణానికి మోటార్ సైకిల్‌పై వస్తూ ఉన్న క్రమంలో సూళ్లూరుపేట నుండి నాయుడుపేట వైపు వస్తున్న టిప్పర్ మోటార్ సైకిల్ ను ఢీకొనడంతో దయానందం కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రమాద ఘటన బాధాకరం

డీఆర్ యూసీసీ సభ్యులు మయూరి శ్యామ్ యాదవ్

విశాలాంధ్ర - గూడూరు : విజయనగరం జిల్లాలో ఆదివారం రాత్రి రెండు రైళ్లు ఢీకొన్న సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ యుసిసి సభ్యులు మయూరి శ్యామ్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన గూడూరులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సూర్య ,చంద్రప్రభ వాహనాలలో ఊరేగిన ఆదిదంపతులు

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం తొండవాడ సమీపంలోని పవిత్ర స్వర్ణముఖి నది ఒడ్డున పురాతనంగా కలిసి ఉన్న రుద్రపాదాల ముక్కోటి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఆదిదంపతులు సూర్యచంద్ర ప్రభ వాహనాలలో ఊరేగుతూ భక్తులకు అభయమించారు. అర్చకుల బృందం వేకువజామునే స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య పూజలు ప్రారంభించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పంచ ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించి పట్టు పీతాంబరాలను కట్టబెట్టి అలంకరించారు. మధ్యాహ్నం ఆలయ ధర్మకర్త మొగిలి రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రాత్రి చంద్రప్రభ వాహనంలో ఆది దంపతులైన ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి వారు ఊరేగితూ భక్తులకు అభయమించారు. ఎలాంటి అసౌకర్యం కలగకుండా తొండవాడ గ్రామస్తులు యువత చర్యలు చేపట్టారు.

రేపటి నుంచి శ్రీవారి ప్రసాదం పంపిణీ

- టీటీడీ రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఏర్పాట్లు

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల అనంతరం టీటీడీ విశ్రాంత ఉద్యోగులకు, కుటుంబ పింఛన్‌దార్లకు అందించే శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాన్ని బుధవారం (రేపటి) నుంచి నవంబర్ 15వ తేదీ వరకు అందించనున్నారు. తిరుపతిలోని టీటీడీ క్యాంటీన్ వద్ద గల కొత్త జాబిలి భవనంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రసాదాలు పంపిణీ చేస్తారు. పింఛన్ దార్లు తమ స్మార్టు కార్డు చూపి ఒక పెద్ద లడ్డూ, ఒక వడ పొందవచ్చు. పిపిఓ నంబర్ల వారీగా ప్రసాదాల పంపిణీ జరుగుతుంది. నవంబరు 1, 2 తేదీల్లో 164 నుండి 3,395 వరకు, నవంబరు 3, 4వ తేదీల్లో 3,397 నుండి 5,078 వరకు, నవంబరు 6న 5,079 నుండి 6,522 వరకు, నవంబరు 7, 8వ తేదీల్లో 6,523 నుండి 7,826 వరకు, నవంబరు 9, 10వ తేదీల్లో 7,827 నుండి 9,064 వరకు, నవంబరు 13, 14వ తేదీల్లో 9,065 నుండి 10,215 వరకు, నవంబరు 15న 10,216 నుండి మిగిలిన పింఛన్‌దారులందరికీ ప్రసాదాలు అందిస్తారు. విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ పింఛన్‌దారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీవారి ప్రసాదాలను స్వీకరించాలన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే సీఎం జగనన్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. సోమవారం గుంట ప్రాథమిక పాఠశాలలో 80 పాఠశాలలకు ప్రభుత్వం అందించిన రూ. 7లక్షల విలువ జేసే వంట పాత్రలను ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో వంట కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యానికి పెద్ద పీత వేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న గోరు ముద్ద పేరుతో ప్రతి రోజు విద్యార్థులకు విందు భోజనం వడ్డిస్తున్నారని అన్నారు. అనంతరం ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగనన్న నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి కార్పొరేట్ పాఠశాలకు దీటుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. రోజు వారి మెనూతో పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఆకట్టు కుంటున్నాయని గుర్తు చేశారు. మెనూతో పాటు నాణ్యమైన పాత్ర లు ప్రభుత్వం పంపిణీ చేయడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ క్రమంలో భాగంగా మంత్రికుమార్తె, ఎంపీపీని ఎంఈవో మనోజ్కుమార్, ఆర్కేస్వార్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు కాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మండల కన్వీనర్ శేఖర్రాజు ఉప సర్పంచ్ శేషాద్రి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, ఎంపీడీవో మోహన్ మురళీ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ రేఖ, సీఆర్పీలు, పాఠశాల హెచ్ఎం యుగంధర్, ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాపై ప్రత్యేక దృష్టి సారించాలి

విశాలాంధ్ర - పలమనేరు : ముసాయిదా ఓటర్ల జాబితాపై బిఎల్ఏలతో పాటు క్లస్టర్,యూనిట్ ఇంచార్జిలు ప్రత్యేకమైన దృష్టి సారించాలని మాజీ మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్ల ముసాయిదా జాబితా పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఓటర్ వెరిఫికేషన్ కంప్లీట్ చేసుకోవడం ద్వారా ఓటర్ లిస్ట్పై పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఫేక్ ఓట్లు డబుల్ ఎంట్రీలు డెత్ ఓట్లు గుర్తించగలమన్నారు. పార్టీకి అనుకూలంగా ఉన్న యువత,యువకులకు ఓటు హక్కు కల్పించవచ్చని వివరించారు. పార్టీకి అనుకూలమైన ఓట్లు తొలగింపుకు గురైతే వెంటనే కొత్తగా ఓటర్లుగా నమోదు చేసుకొనేందుకు వీలుంటుందన్నారు. ఎలక్షన్ వరకు ఓటర్ వెరిఫికేషన్ అనేది ఓ నిరంతర ప్రక్రియ అని తెలియజేశారు. ముసాయిదా ఓటర్ల జాబితాపై ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు నాయకుల హాజరు తప్పనిసరి అని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ మేరకు ఓటర్ల జాబితా నమోదు అభ్యంతరాలను తెలిపేందుకు ఇచ్చిన గడువు పై అందరికి అవగాహనా అవసరం అన్నారు. వచ్చే ఏడాది జనవరి5 కు పూర్తి ఓటర్ల జాబితా రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం బాబు షూరిటి - భవిష్యత్తుకు గ్యారంటీ- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంపై కార్యాచరణ జన సైనికులతో కలిసి చేపట్టబోయే కార్యక్రమాలపై ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు దశరథచారి, సీనియర్ నాయకులు ఆర్.వి బాలాజీ, వి.కోట, బైరెడ్డి పల్లి, పెద్దపంజాని, గంగవరం,పలమనేరు మండల,టౌన్ పార్టీ అధ్యక్షులు రంగనాథ్, కిషోర్ గౌడ్, ఆనంద్, సోమశేఖర్ గౌడ్,నాగరాజు రెడ్డి, ఆర్ బి సి,కుట్టీ,గిరి, సుబ్రహ్మణ్యం గౌడు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

ఆకు మాడు తెగులు నివారణపై అవగాహన

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లె : ఉద్యాన అధికారి లక్ష్మీ ప్రసూన, ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పాతుర్నాతం గ్రామాలలో సాగు చేస్తున్న బంగాళాదుంప పంటను పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బంగాళాదుంప లో చేపట్టవలసిన సస్యరక్షణ పై రైతులకు అవగాహన కల్పించారు.బంగాళాదుంప పంటలో ఆకుమాడు తెగులును గుర్తించి దానికి నివారణ పద్ధతులను రైతులకు వివరించడం జరిగింది. అందులో భాగంగా ఈ తెగులు ఆశించినప్పుడు మొదటగా మొక్కలపై పసుపు రంగు తరువాత గోధుమ రంగు మచ్చలు ఏర్పడి క్రమేనా మొక్కలు ఎండిపోతాయి. ఈ తెగులు కొమ్మలు దుంపలను కూడా ఆశించి పంట నష్టం కలిగిస్తుంది. చల్లటి వాతావరణం ఉన్నప్పుడు పగటివేళ్లలో తెల్లటి శిలీంద్రం ఆకుల అడుగుభాగాన కనబడుతుందని తెలిపారు.కొత్తగా బంగాళాదుంప పంట సాగు చేయబోయే రైతులు, విత్తన దుంపలను వైరస్, ఫంగస్ ,బ్యాక్టీరియా ,పురుగులు ఆశించని ప్రదేశాల్లో విత్తనాల కోసం ప్రత్యేకంగా పండించిన దుంపలను , అక్టోబర్ చివరివారం నుంచి నవంబర్ రెండవ వారం లోపు విత్తుకోవచ్చని సూచించారు.విత్తన శుద్ధి కోసం 30-40గ్రా బరువున్న ,మొలకలు వచ్చిన దుంపలను ఎన్నుకొని నాటడానికి ముందు లీటరు నీటికి మూడు గ్రాముల మాంకోజెబ్ లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ కలిపిన ద్రావణంలో రెండు నుంచి ఐదు నిమిషాలు ఉంచి ఆరబెట్టి తర్వాత నాటాలని సూచించారు.

ప్రజా విశ్వాసం కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వి. కోట : ప్రజా విశ్వాసం కలిగిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పలమనేరు ఎమ్మెల్యే ఎన్. వెంకటేగౌడ అన్నారు. సోమవారం ఆయన సొంత మండలం వి. కోట లోని జవుని పల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నక్కన పల్లి గ్రామంలో ప్రజలనుండి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం చెరువు ముందర ఊరు, దొమ్మరి మిట్ట, చింతలగుంట, మావత్తూరు, ఎగువపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి గడప గడపకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్న తీరు పట్ల ప్రజల నుండి వచ్చిన స్పందన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటల మనిషి కాదని చేతల మనిషి అని ఈ నాలుగున్నర ఏళ్లలో నిరూపిం చుకున్నారని అన్నారు. చెప్పిన విధంగా నవరత్నాల ద్వారానే కాకుండా చెప్పకుండా అనేక సంక్షే మ పథకాలు ప్రవేశపెట్టి లబ్ధిదారులకు అందజేసి ప్రజల విశ్వాసాన్ని పొందారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరెన్నో సంక్షేమ పథకాలు అందజేయ నున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రి గాహగెలిపించుకోవాలని కోరారు. ప్రస్తుతం పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికోసం , విద్యార్థులకు, రైతులకు, మహిళలకు, కార్మిక కర్షకుల కోసం మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి ఎదుగుదలకు సహాయం అందిస్తారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డాక్టర్ బాలగురునాథ్, ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీం ఖాన్, స్థానిక సర్పంచ్ భారతమ్మ చలపతీ, ఎంపీటీసీ ఆనంద్, జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్, జిల్లా పరిషత్ సాంఘిక సంక్షేమ, సామాజిక రంగాల సలహా ప్రత్యేక ఆహ్వానితులుగా అమర్నాథ్, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్, పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం. ఆర్. ఆంజనేయులు, పంచాయతీ ల సర్పంచులు శ్రీనివాసులు, దామోదర్, నాయకులు ఇంద్రేష్, టీ. ఎన్. గిరిబాబు, సురేష్ బాబు, ఎంపీడీఓ మహ్మద్ రఫీ, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంఇఓ చంద్రశేఖర్,వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మి, ఉద్యానవన శాఖాధికారి లక్ష్మి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో నూతన ధర్మకర్తల మండలి సమావేశం

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ సోమ వారం నూతన ధర్మకర్తల మండల సమావేశం బోయకొండ చైర్మన్ నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు బోయకొండలో భక్తుల సౌకర్యార్థం శుక్రవారం రోజున 200 మందికి ఉచిత అన్నదానాన్ని ఏర్పాటు చేయాలని చైర్మన్ ఆమోదించారు అలాగే కొండ కింద పొంగల్ షెడ్లు సోలార్ వాటర్ పంపులు త్రాగు నీరు పరిశుద్ధమైన నీరు అందేలా చూడాలని తెలిపారు బోయకొండ కింద సిసి రోడ్లు మొదలైన కార్యక్రమం అభివృద్ధి కార్యక్రమాలను ఆమోదం తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డిఈవో చంద్రమౌళి పాలక మండల సభ్యులు రజిని భారతిహైమావతిబుడ్డమ్మరెడ్డమ్మపవన్కుమార్రాజేష్భాస్కర్ రెడ్డి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ రవిశంకర్ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఆర్డీఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవిశంకర్ రెడ్డి ను డివిజనల్ గ్రామ రెవెన్యూ అధికారుల కార్యవర్గం నాయకులు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. సోమవారం డివిజనల్ గ్రామ రెవెన్యూ అధికారుల కార్యవర్గం అధ్యక్షులు బాల మురలీకృష్ణ, ప్రధాన కార్యదర్శి నెన్నూరు చంద్రశేఖర్, శివప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రవిశంకర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ గ్రామ రెవెన్యూ అధికారుల కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

--- ఎంపీడీవో శ్రీదేవి ---

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: మండలం వేల్కూరు గ్రామ సచివా లయం ఆవరణలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని సింగల్ విండో అధ్యక్షులు బాబురెడ్డితో కలిసి ఎంపీడీఓ శ్రీదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ .మనకు పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నా రు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బిందు మాలతి, అంగన్వాడి కార్యకర్తలు హేమలత, విజయశాంతి, మరగతం, దీప స్వచ్ఛందంగా ఏర్పాటుచే సిన పోషకాహార స్టాళ్లకు ఎంపీడీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, డా. దుర్గాదేవి, డా. ప్రశాంత్, డా. శివరామకృష్ణ, డా. పావని చంద్ర, సిబ్బంది షాలిని, సూపర్వైజర్ షైలా, ఈవోపీఆర్డి రాఘవేంద్ర రాజు, పంచాయితీ కార్యదర్శి శివ య్య, ఎమ్మెల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, నాయకులు మో హన్, జయరామన్, రంజని, ధర్మేంద్ర, గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

----- ఏఐటీయూసీ నేతలు డిమాండ్ -----

విశాలాంధ్ర -చిత్తూరు: కావలిలో ఏ పీ ఎస్ ఆర్టీసీ బస్సు డ్రైవర్ పై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐటియుసి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం డ్రైవర్ పై దాడిని నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ .నాగరాజు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ విభాగంలో డ్రైవర్గా పనిచేస్తున్న రామ్ సింగ్ విధి నిర్వహణలో ఉండగా దారి కల్పించాలని హారన్ కొట్టినందుకు కావలిలోని అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది బస్సును ఆపి డ్యూటీలో ఉన్న డ్రైవర్ని కిందికి దౌర్జన్యంగా దించి నడిరోడ్డులో పిడుగుద్దులతో, కాళ్ళతో తన్ని స్పృహ తప్పిపోయే విధంగా చేసిన అధికార పార్టీకి సంబంధించిన వారిపై చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కావలి పోలీస్ అధికారులు కొంతమందిని మాత్రం అరెస్టు చూపించి దీనికి ముఖ్య కారుకులైన వారిని అరెస్టు చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే సంఘటనకు ముఖ్య కారకుడైన సూత్రధారిని అరెస్టు చేసి డ్రైవర్ రామ్ సింగ్ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటియుసి గౌరవ సలహాదారులు వి సీ గోపీనాథ్ , ఏఐటియుసి నాయకులు దాసరి చంద్ర, ఏ కే.రమాదేవి, పి.రఘు,లతా పాల్గొన్నారు.

గొప్ప మానవతావాది సర్ హెన్రీ డ్యూనెంట్

విశాలాంధ్ర -చిత్తూరు: సర్ హెన్రీ డ్యూనేంట్ గొప్ప మానవతావాదని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు శాఖ ప్రతినిధులు కొనియాడారు. సోమవారం చిత్తూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చిత్తూరు జిల్లా శాఖ కార్యాలయంలో అంతర్జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు సర్ హెన్రీ డ్యూనెంట్ 113 వ. వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి ఘటించి ఆయన సేవలను కొనియాడారు . ఈ సందర్భంగా చిత్తూరు రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ సర్ హెన్రీ డ్యూనేంట్ కలియుగాంతం వరకు వీరిసేవలు గుర్తుంటాయి ,గొప్ప మానవతావాది, మార్గదర్శకుడని.ప్రపంచ దేశాలు వీరి సేవలను కొనియాడాయని. నోబుల్ బహుమతి నిర్వాహకులు వీరి సేవలు గుర్తించి 1901లో నోబుల్ బహుమతి ఇవ్వడం జరిగిందన్నారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో రెడ్ క్రాస్ సొసైటీ శాఖలు విస్తరించి యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాల వలన వివిధ విపత్తులలో క్షతగాత్రులైన వారిని ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ఆరోగ్య చికిత్స, ఔషధ, ఆహార, పానీయాల తదితర సేవలు అగ్రభాగాన ఉండి సేవలు అందిస్తున్నదని ప్రపంచంలో అతిపెద్ద మానవతాసేవా సంస్థగా గుర్తింపు పొందినన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డాక్టర్ విజయ్ కుమార్ , కార్యదర్శి సహదేవ నాయుడు, ఏ.వో.గోపి, ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి ,ఏ.ఆర్.టి విభాగం డాక్టర్ రాజన్న , ధరణి సిస్టర్, పార్వతి, సురేష్, ప్రభు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాస్ పరీక్షల నిర్వహణ కోసం చర్యలు

---- ఈ.ఓ.శివరత్నమ్మ ----

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం పరిధిలో నవంబర్ 3 వతేది ప్రభుత్వం చే 3 ,6,9వతరగతి ల విద్యార్థులు కు నిర్వహించే నేషనల్ ఆక్యుమెంట్ సర్వే పరీక్షల నిర్వహణ నిమిత్తం పర్యవేక్షకుల కొరకు స్థానికంగా ఉన్న శ్రీని వాస డిగ్రీ కళాశాల ను ఎం.ఈ .ఓ.శివరత్న మ్మ సందర్శించారు. ఈ క్రమంలో కళాశాలలో ఉన్న విద్యార్థులు ను పర్యవేక్షకుల ఎంపిక చేశారు. వారికి పరీక్ష ల నిర్వహణ కోసం దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జనార్దన్ నాయుడు మండల పి.ఆర్.సి.సిబ్బంది పాల్గొన్నారు.

దళిత వాడలోఘనంగా పౌర హక్కుల దినం

విశాలాంధ్ర -సదుం : మండల పరిధిలోని కంభంవారి పల్లి పంచాయతి గాండ్ల పల్లి దళిత వాడ లో సోమవారం పౌర హక్కుల దినం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మారుతి మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ తమ తమ హక్కలను కాపాడు కోవాలి అని అన్నారు. ఈ సమావేశంలో గ్రామస్థులు తమ గ్రామం లోని శ్మశాన వాటిక ఆక్రమణ తొలగించాలని డిమాండ్ చేశారు. గ్రామం వద్ద వున్న దారి సమస్య తీర్చాలని కోరారు. అదేవిధంగా భూమి లేని వారి కి భూమిని పంపిణీ చేయాలని అధికారులను కోరారు. సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆర్ ఐ ఫణి కుమార్, వీ ఆర్ వో జ్యోతి, సర్వేయర్ మధు, అంబేద్కర్ దళిత సంఘం గౌరవ అధ్యక్షులు సీతా పతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుతాంలో దాఖలైన అర్జీలపై సమీక్షలు

ఎం.డి.ఓ.నాగరాజ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో గత సెప్టెంబర్ నెల 13 వతేది నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా సంయుక్త అధికారి పాల్గొని వారి సమక్షంలో నమోదైన ప్రజా విజ్ఞప్తుల పై 31.10.23 వతేది మంగళవారం మధ్యాహ్నం 2.గం.లకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సంయుక్త అధికారి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమం లో సంబంధించిన అధికారులు వారి విజ్ఞప్తుల పై నివేదికలు సమర్పించవలసింది గా మండల స్థాయి అధికారులకు మండల అభివృద్ధి అధికారి.నాగరాజ సూచించారు

ప్రసిద్ధ కథా,నవల,నాటక రచయిత డా:విఆర్.రాసాని ఇటీవలముద్రించిన

వౌలికలబీడు, మట్టిబతుకులు

విశాలాంధ్ర - తిరుపతి : ఆదియోధుడు అనే నవలల పరిచయ కార్యక్రమ సభ ఈ రోజు ఎస్వీ యూనివర్సిటీ గ్రంథాలయం లో గంభీరంగా, రసవత్త రంగా సాగింది.ఈ సభలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మహ్మద్ హుసేన్ ముఖ్య అతిథిగా పాల్గొని అట్టడుగు జాతుల జీవితాలను గురించి రాసిన అరుదైన రచయిత రాసాని అనీ చాలా కాలంనుంచి ఆతని రచనలను నేనూ చదువుతున్నానని పేర్కొ న్నారు. సభాధ్యక్షులు ,ప్రసిద్ధ సాహిత్యవిమర్శకులు మేడిపల్లి రవికుమార్ తెలుగు సాహి త్యంలో గురజాడ,శ్రీపాద, చలం.కొ.కు .రావిశాస్త్రి, మధురాంతకం రాజారాం లాంటివారిలా ఈకాలంలో తెలుగు సాహిత్యంలో రాసాని నిలిచిపోతారని,ఎవరూ స్పృశించని, ఇసుళ్లు పట్టేవారి గురించీ,నక్కల వాళ్లు,ఎలుగొడ్లవారు యానాదులు వంటివా రిగురించి అరుదైన సాహిత్యాన్ని రాశారని, ఇప్పుడు కాటికాపర్ల గురి ంచి రాశారన్నారు.ఆ తర్వాత ఆచార్య కొలకలూరి మధుజ్యోతి వౌలికలబీడు నవల గురించి మాట్లాడుతూ స్మశానం పైన బతికే కాటి కాపర్ల గురించి ఇంత వరకు ఎవరూ రాయిని విధంగా ,శవదహన ఆచారాలు అక్కడా కనిపించే కులాధిపత్యధోరణులు, తాత్విక చింత నలు, నిలువెల్లా మానవత్వం నిండిన కాటికాపర్ల గొప్పతనాలు, వారిపేదరికం, వారిలోనూ కాలానిక ను గుణంగా వచ్చిన చైతన్యాన్ని ఈ నవల నిండా ఆవిష్కరించడిందని చెప్పారు.డా:పి.సి.వెంకటేశ్వర్లు ఆదియో ధుడు నవలను సభకు పరిచ యం చేశారు.అందరూ దేవుడిగా కొలిచే శ్రీకృష్ణుడిని సుస్థిర,సువిశాల సామ్రాజ్యస్థాపకుడిగా, బహుముఖ ప్రజ్ఞావంతుడిగా ,మనుషులను మానిసిక బానిసలుగా మార్చేసే మనువాదనిరోధకడిగా ఈ నవలలో ఎలా చిత్రంప బడ్డాడో వివరిం చారు.ఆతర్వాత ఆచార్య ఆర్.రాజే శ్వరమ్మ మట్టి బతుకులు నవలలో మట్టిప నులుచేస్తూ,పందుల్ని మేపే వడ్డి బోయలకులంలోని బసివిని దూరాచారానికి బలైపోయే ఆడవారి గురించీ, భూస్వాముల దౌర్జ న్యాల పైనాన్ని గురించీ ఆలోచనాత్మకంగా చెప్పారని అన్నారు. ఎస్వీయూ గ్రంథాలయం అధ్వర్యంలోచాలా గంభీ రంగా జరిగిన ఈ సభను ఆకులమల్లేశ్వరరావు నిర్వహిం చారు.ఇంకా ఈ సభలో లైబ్రేరియన్ కే .సురేంద్రబాబు ,జి.గోపాలయ్య, కృష్ణస్వామి రాజు,కలువగుంట,వి.షణ్మగం,సాకంనాగరాజు.యువశ్రీ.జి.యస్ ప్రసాద్, కొత్వాలు అమరేంద్ర లాంటి ప్రముఖులెందరో పాల్గొన్నారు

నూతన దంపతులను ఆశీర్వదించిన మంత్రి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి మండలంలోని సి డి కండిక సర్పంచ్ గోవిందస్వామి మంగమ్మ కుమారుడు భరత్ కుమార్ కోడలు నికితను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కలతూరు నారాయణస్వామి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కార్వేటినగరం సర్పంచ్లు ధనంజయవర్మ, గుణవతి లోకనాథ నాయుడు గోవిందస్వామి, వైసీపీ నాయకులు లక్ష్మీపతి రెడ్డి, కుప్పారెడ్డి, పురం ధర్, వరదారెడ్డి,, హమీద్, తదితరులు ఆశీర్వదించారు. అదేవిధంగా సత్యవేడు ఎమ్మెల్యే ఆది మూలంనూతనదంపతులను ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలియ జేశారు.

సంచార జాతుల అభివృద్ధి నూతన ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - పలమనేరు : సోమవారం విజయవాడలోని డి యన్ టి సంచార జాతుల అభివృద్ధి మండలి నూతన ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు విశిష్ట పూజశ్రీ అతిథి మహరాజ్ స్వామి దూళిపాళ ఏసుబాబు ఆధ్వర్యంలో 36కు లాలకు సంబంధించిన 26 జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు కోశాధి కారిలకు రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు కార్యదర్శి తేల్లి వైకుంత రావు కోశాధికారి సుబ్రమణ్యం రాష్ట్ర మహిళల అధ్యక్షురాలు రొట్ట లక్ష్మి ఆధ్వర్యంలోఈ కార్యక్రమం జరిగింది. ఇందులో ఎన్నుకో బడిన వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు.రాష్ట్ర డి యన్ టి సహాయ కార్యదర్శి పూటు కోట వెంకటర మణ,ఉపా అధ్యక్షులు కాతరి రవీందర్, చిత్తూరు జిల్లా డి యన్ టి అధ్యక్షులు సంపంగి, కార్యదర్శి రాజ, మహిళలు పుష్ప ప్రవంతి తిరుపతి జిల్లా డి యన్ టి అధ్యక్షు రాలు నిరోషా, గౌరవ అధ్యక్షులు ఈశ్వర్ దంప తులు ఆంధ్రప్రదేశ్ డి ఎన్. టి.రిజిస్ట్రేషన్ నెంబర్ 414.2023.లో అందరికి ప్రమాణస్వీకారం చేయించారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

- ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు పిలుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : నవంబరు నెల 18 న హైదరాబాద్ కేంద్రంగా జరుగు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దామని తిరుపతి జిల్లా ఎంఎస్పి, ఎంఆర్పిఎస్, అనుబంధ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. నవంబర్ 18 న హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్లో జరుగు మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతం చేయడానికై ఎంఆర్పిఎస్, ఎంఎస్పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సోమవారం తిరుపతి జిల్లా ఎంఎస్పి, ఎంఆర్పిఎస్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం ఎంఆర్పిఎస్ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జి ఇర్ల రాజా మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్ఛార్జిలు మంద పెంచలయ్య మాదిగ విచ్చేసి మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధతకై మందకృష్ణ మాదిగ గత 29 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారని, ఎస్సీ వర్గీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ మద్దతు ఇస్తూనే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 18 న జరుగు మాదిగల విశ్వరూప మహాసభ విజయవంతానికై గ్రామాలు కేంద్రంగా ప్రతి ఇంటి నుండి కుటుంబ సమేతంగా విశ్వరూప మహాసభకు తరలివచ్చేలా ఆయా నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి, ఎంఆర్పిఎస్ తిరుపతి జిల్లా ఇన్ఛార్జిలు వెంబడి రాధాకృష్ణ, పులి కుంట్ల గోపి, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, ఎంఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమర్నాథ్ వడ్డెర, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు యతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పట్టణ యువసేన అధ్యక్షులు వెంకట ముని మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వర్ మాదిగ, బాలరాజు మాదిగ, ఏటీఎం మాదిగ, కార్తీక్ మాదిగ, రేణిగుంట మండల ఎంఆర్పిఎస్ ఇన్ఛార్జి యువరాజ్ మాదిగ, దళిత ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ లక్ష 36 వేల రూపాయలు మంజూరు కావడంతో సంబంధిత బాధితులకు మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి సోమవారం రోజున పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ముగ్గురు ఆరోగ్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఒకరికి 72000 మరొకరికి 24,000 ఇంకొకరికి 40 వేల రూపా యలు మంజూరు కావడం జరిగింది బాధితులు ఈ నగదును సద్విని యోగం చేసుకొని వైద్య సిగ్నల్ నిర్వహించుకోవాలని సూచిస్తున్నాన న్నారు ఇందులో అభాగ్యులను ఆదుకునే విధంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో పేద బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడుతుం దన్నారు. పేద ప్రజల పక్షాన నిలబడిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత కార్యదర్శి చంద్రహాస్ వైసీపీ నాయ కులు ప్రభాకర్ రెడ్డి కోమ్మరి రమణ ప్రభాకర్ నాయక్ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో ఇరువర్గాలు దాడులు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండలంలోని ఎం.నాశంపల్లె దళితవాడలో వైసీపీకి చెందిన ఇరువర్గాలు వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుని గాయాలతో ఆసుపత్రి పాలైన సంఘటన సోమ వారం ఉదయం జరిగింది. గంగాధర నెల్లూరు మండలం ముక్కళ త్తూరు పంచాయతీ ఎం.నాశంపల్లె దళితవాడకు చెందిన సర్పంచ్ అనీలా కుమారుడు అబూకు , ఆ దళితవాడలోనే వేణు అలియాస్ వేణుగోపాల్ కు గత కొన్నేళ్ళుగా మనస్పర్ధలు ఉన్నాయి. కాగా వీరివురు సై తం వైసీపీ లోనే కొనసాగుతున్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సర్పంచ్ అనీలా కుమారుడు అబూ తనకు తెలియకుండా వేణు కుటుంబం కు ఏది అందరాదని చెప్పి వలంటీర్ గుణశేఖర్ ను ఆదేశించాడు. ఈ విషయంగా వాలంటీర్ ను వేణు పలుసార్లు నిలదీసిన ఆబూ చెప్పందే తానేమి మీకు చేయలేనని తేల్చి చెప్పేశాడు దీంతో వేణు కుటుంబం నన్ను నిలదీస్తున్నారని చెప్పి ఆబూకి విషయం తెలియజేశాడు. దీంతో సర్పంచ్ కుమారుడు ఆబూ, వాలంటీర్ ఇద్దరు కలిసి వేణు, హేమంత్ లపై సోమవారం ఉదయం దాడికి పాల్పడ్డారు. ఈ దాడుల్లో దెబ్బలు తిన్న వారిలో హేమంత్ గంగాధర నెల్లూరు దళిత వాడలో ని బంధువులకు, స్నేహితులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడు. ఈవిషయం తెలిసి హేమంత్ చెందిన వారు వెంటనే ఎం నాసంపల్లి దళిత వాడలో ఆబూ వర్గంపై దాడి పాల్పడ్డారు. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసువత్రికి చికిత్స నిమిత్తం చేరారు. కాగా ఈ విషయంగా గంగాధర నెల్లూరు పోలీసులును వివరణ కోరగా మాకు ఇరువర్గాల వారి నుంచి ఎటువంటి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: హైదరాబాద్ నగరం పరేడ్ మైదానంలో వచ్చే నెల 18న నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తిరుపతి జిల్లా అధ్యక్షులు పెంచలయ్య మాదిగ కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం నియోజకవర్గ ఇంచార్జ్ ఇర్ల రాజా మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంద పెంచలయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధతకై మందకృష్ణ మాదిగ 29ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ మద్దతు ఇస్తూనే షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టబద్ధత చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు నవంబర్ 18న మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు ప్రతి ఇంటి నుంచి కుటుంబ సమేతంగా తరలివచ్చేలా నాయకులు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇంచార్జి వెంబడి రాధాకృష్ణ, పులి కుంట్ల గోపి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, ఎంఎస్ పీ తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్ వడ్డెర, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు యతీష్ మాదిగ, పట్టణ యువసేన అధ్యక్షులు వెంకటమునిమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వర్ మాదిగ, బాలరాజు మాదిగ, ఏటీఎం మాదిగ, కార్తీక్ మాదిగ, రేణిగుంట మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ యువరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అరాచక పాలనకు స్వస్తి చెప్పాలి

---- టిడిపి జనసేన నేతల పిలుపు ----



విశాలాంధ్ర -చిత్తూరు: రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనకు స్వస్తి పలికే విధంగా ఉమ్మడి కార్యాచరణ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని టిడిపి జనసేన నేతలు పిలుపునిచ్చారు. సోమవారం చిత్తూరులోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి జనసేన నేతలు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్యం పోస్తున్నట్లు ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్యం నెలకొందన్నారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు సర్వనాశనం అయిపోయాయని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు యువతకు కరువయ్యా అన్నారు. నేడు రాష్ట్రంలో రాక్షస పాలకొనసాగుతుందని దీనికి ఉమ్మడిగా చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు జనసేన టిడిపి కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేస్తున్నట్లు చెప్పారు. కార్యకర్తలకు టిడిపి జనసేనలు అండగా ఉంటాయన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీలు ఎన్నికల్లో పొత్తు పెట్టుకోవడం అధికార పార్టీ జీర్ణించుకోలేక పోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టడమే టిడిపి జనసేన లకు ప్రధాన ఆశయం కావాలన్నారు. ఐక్యంగా వచ్చే ఎన్నికలను ఎదుర్కోవాలని చెప్పారు. ఓటర్ల జాబితా విషయంగా అప్రమత్తంగా ఉండాలన్నారు .ఈ సమావేశంలో టిడిపి నేతలు బీద రవిచంద్ర మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, పనబాక లక్ష్మి, చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు నాని, జనసేన నేతలు సత్య, హరిప్రసాద్, పలువురు టిడిపి మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు మాజీమేయర్లుపలువురుటిడిపిజనసేన నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

రత్నం మేస్త్రి కుటుంబాన్ని పరామర్శించిన డిప్యూటీ సీఎం కుమార్తె

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన రత్నం మేస్త్రి కుమారుడు ఆర్మీ ఉద్యోగి రామ్ కి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి రత్నం మేస్త్రి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.దేశానికి ఎనలేని సేవలు చేసిన ఆర్మీ ఉద్యోగి రామ్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈమె వెంట ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి సర్పంచులు ధనంజయ వర్మ,దివ్య, ఎంపీటీసీ శ్రీనివాసులు రెడ్డి,మాజీ సర్పంచ్ మునికృష్ణ,ఇవి చందురాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా చిరంజీవిరెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఏపీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతి జిల్లా తొట్టం బేడు మండల పరిధిలోని తంగేళ్లపాళెం పీఏసీఎస్ సీఈవో పి.చిరం జీవిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విజయవాడ అంబేద్కర్ భవన్‌లో ఆదివారం పీఏసీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సం దర్భంగా పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎనుకున్నారు, ఇందులో చిరంజీవిరెడ్డికి రాష్ట్ర కార్యదర్శిగాఅవకాశం కల్పించారు. రాష్ట్ర కార్యదర్శిగా నియమిం చబడిన చిరంజీ విరెడ్డిని సోమవారం తంగేళ్లపాళెం పీఏసీఎస్ ఉద్యో గులు ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

ఛాంపియన్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : దక్షిణ భారత హిందీ ప్రచార సభ 2023 సెప్టెంబర్ 12వ తేదీ నిర్వహించిన హిందీ పరీక్షల్లో ఛాంపియన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయురాలు టి. అన్నపూర్ణ, ఛాంపియన్ సంస్థల కరస్పాండెంట్ శ్రీమతి రవీంద్ర కుమారి అభినందించారు. పరిచయ్- ఎం.కరిష్మా 95, కె. తేజో జ్యోతి 81, కె .తేజో ప్రకాష్ 78, కే.రిషిక్ 95, సుశాంత్ రాయ్ 89, కె .తేజోజీవన్ 81, పి. అయాన్ 94, జి. శానిత్వ 60, జి. యశ్వంత్ 79, ప్రాథమిక- కే. శ్రీహారిణి 91, ఓ. భవ్యశ్రీ 95, సిహెచ్ .రేష్మ 95, ఎం. వెన్నెల 92, టి. చారులేఖ 90 టి. త్రివేణి 91, కె .అనూష 91, ఓ. దేవ హర్ష 75, మధ్యమ,హెచ్. మునిషాకుమారి, 154, కే. మోక్షిత్ సాయి 150, వై. లతిక155, కె.రిషితన్న ,137 కె. కౌశిక్ 151, రాష్ట్ర భాష,- ,పి. లాస్య రెడ్డి 146, కె .జ్ఞాపికా రెడ్డి 153, టి . దిశ్వజ 146, ప్రవేశిక- వి. పూజ 254, కె. మనస్వే, 221 పి. కారుణ్య 180, ఎస్. సర్మేన్ 229, ఈ. చాందిని 217 మార్కులు సాధించారు.

గుజిరి వ్యాపారుల సంఘం నగర నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్ష కార్యదర్శులుగా దాము..అల్లాబకస్‌లు ఎన్నిక



విశాలాంధ్ర - తిరుపతి : గుజిరి వ్యాపారస్తులు ను గౌరవ ప్రదంగా చూడాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ గుజిరి వ్యాపారస్తులు మహాసభ బైరాగి పట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్ లో జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ. నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి లు హాజరయి ప్రసంగించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గుజిరి వ్యాపారస్థులను గౌరవప్రదంగా చూడాలని అలా కాకుండా పోలీసులు వారిని దొంగల్లా చూస్తున్నారని ఇది సరైనది కాదని వారికి పోలీసులు గుర్తింపు కార్డు ఇవ్వాలని. వారికి ఇంకా అనేక సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని దానికిఏఐటీయూసీ సంపూర్ణ సహకారం అంది స్తుందని వారు అన్నారు.ఈ సందర్భంగా నగర నూతన నాయక త్వాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా ఎన్.డి.రవి,అధ్యక్షులు గా-దాము,ప్రధాన కార్యదర్శిగా అల్లాబకస్ ఉపాధ్యక్షులు గా-రాము. బాలన్. మహాభూబ్ బాషా సహాయ కార్యదర్శి లుగాఅలి బాషా.పలని. రాధా లత..కోశాధికారిగాఅజీమ్ లుమరో 10 మంది కొంచెం సభ్యులు ఎన్నిక కావడం జరిగింది.

వృథాగా పోతున్న తాగునీరు



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం జ్ఞానమ్మ కండ్రిగలో తాగునీరు వృథాగా పోతోంది. జ్ఞానమ్మకండ్రిగ వాసుల కోసం ప్రభు త్వం నీటి ట్యాంకును ఏర్పాటు చేసింది. ఈ ట్యాంకుకు పైపు లైను ఏర్పాటు చేసి ఆ గ్రామస్థులకు తాగునీటి సరఫరా చేస్తున్నారు. అయితే నీటి ట్యాంకు వద్ద పైపు లైను దెబ్బ తినడంతో తాగునీరు వృథాగా పోతోంది. ట్యాంకు పరిసరాల్లో ఈ నీరు నిల్వ చేరి బురదమయంగా మారుతోంది. అధికారులు ఇకనైనా స్పందించి జ్ఞానమ్మ కండ్రిగలో తాగునీరు వృథాగా పోకుండా పైపులైనుకు మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ముళ్ల పొదలు తొలగించండి



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం జ్ఞానమ్మకండ్రిగకు వెళ్లే ప్రధాన మార్గంలో ఉన్న ముళ్ల పొదలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. జ్ఞానమ్మకండ్రిగకు వెళ్లే ప్రధాన మార్గంలో ఇటీవల కాలంలో ముళ్ల పొదలు ఏపుగా పెరిగి పోయాయి. ఈ కారణంగా దారి మూసు కుపో యింది. ఈ దారిలో వెళ్లాలంటేనే బాటసారులు భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాల్లో ఈ మార్గంలో వెళ్లాలంటే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు ఇకనైనా స్పం దించి దారికి అడ్డంగా ఏపుగా పెరిగిన ముళ్ల పొదలను తొలగించాలని జ్ఞానమ్మకండ్రిగ వాసులు కోరుతున్నారు.

రౌతుసూరమాల రోడ్డుకు మరమ్మతులు చేయండి



విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం రౌతుసూరమాల రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. ఈ మార్గంలో నిత్యం భారీ బరువుతో కంకర, మట్టి లారీలు తిరుగుతుంటాయి. ఈ కారణంగా ఈ రోడ్డు గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తోంది. ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని రౌతుసూరమాల పరిపర గ్రామాల ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ వారు స్పందించడం లేదు. ఉన్నతాధికారులైనా స్పందించి రౌతుసూరమాల రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి



విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రత్యేక అధికారిగా ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి నేడు శ్వేత భవనంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ పదవిలో ఆయన ఒక సంవత్సరం పాటు కొనసాగుతారు. ప్రత్యేక అధికారి హోదాలో ఆయన ఎపిక్ స్టడీస్ లో కొనసాగుతారు. ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో 30 సంవత్సరాలు అధ్యాపకులుగా, యూనివర్శిటీలో వివిధ హోదాలో పని చేశారు. ఈయన పది గ్రంథాలను రచించారు. జాతీయ, అంత ర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధనా పత్రాలను సమర్పిం చారు. అనేక వ్యాసాలను ప్రచురించారు. ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టిన సందర్భంగా ఎస్వీయూ మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య పి. నరసింహారెడ్డి, తెలుగు అకాడమీ డైరెక్టర్లు ఆచార్య జె. ప్రతాపరెడ్డి, పేటశ్రీ తదితరులు అభినందించారు.

స్పందనకు 15 వినతులు: ఆర్ డి ఓ

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజల నుండి స్పందన కార్యక్రమానికి 15 వినతులు అందాయని త్వరగా పరిష్కరించాలని తిరుపతి ఆర్ డి ఓ నిశాంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఆర్ డి ఓ వినతులు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో నేడు . అందిన రెవెన్యూ అంశాలని, అర్జీలను ఆన్ చేసి త్వరగా అర్థవంత పరిష్కారం చూపాలని స్పందన రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని ఆర్ డి ఓ కార్యాలయ అధికారులను, సిబ్బంది ఆర్ డి ఓ ఆదేశించారు.

----- తిరుమల తరహాలో -----

శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

: టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి

- వాహనసేవల బుక్ లెట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబరు 10 నుండి 18వ తేదీ వరకు జరుగనున్నాయని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి చెప్పారు.తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో వీటిని వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం ఎదుట సోమవారం అమ్మవారి బ్రహ్మోత్సవాల వాహన సేవల బుక్ లెట్ ను ఛైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ కరుణాకర రెడ్డి మీడియాతో మాట్లాడారు . బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నవంబరు 7వ తేదీన కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుందన్నారు. నవంబరు 9వ తేదీన లక్షకుం కుమార్చన, అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబరు 10న ధ్వజారోహణం, 14న గజ వాహనం, 15న స్వర్ణరథం, గరుడ వాహనం, 17న రథోత్సవం, 18న పంచమితీర్థం, 19న పుష్పయాగం నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగనున్నాయన్నారు. విశేషమైన పంచమి తీర్థం నాడు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారన్నారు . ఇందుకోసం పెద్ద ఎత్తున భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని వివరించారు. దాదాపు రూ.9 కోట్ల వ్యయంతో అమ్మవారి పుష్కరిణి ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, త్వరలో నీటిని నింపి పుష్కరిణి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, డెప్యూటీ ఈవో గోవిందరాజన్ ఏఈవో రమేష్, పాంచరాత్ర ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, మణికంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

గూడూరు పట్టణ సమస్యలు పరిష్కరించండి

---- ఆర్డీఓకు టీడీపీ, సీపీఐ వినతి ----



విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీడీపీ, సీపీఐ నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీఓ కిరణ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలుగు దేశం, సీపీఐ పార్టీల నాయకులు మాట్లాడుతూ గూడూరు పట్టణం లో టిడ్కో ఇళ్ళలో నివాసం ఉంటున్న వారు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. శానిటేషన్, లైటింగ్ కూడా సరిగా లేవన్నారు.రాత్రివేళల్లో పాములు సంచరిస్తున్నాయన్నారు. ఇప్పటికే ముగ్గురిని పాములు కాటేసినట్లు తెలిపారు. వెంటనే అక్కడ నివాసం ఉన్న వారికి తాగునీరు, శానిటేషన్, లైటింగ్ సదుపాయాలు కల్పించాలన్నారు. పాత బస్టాండ్ కు గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువగా రాక పోకలు సాగిస్తుంటారని, ప్రయాణీకులు అర్జెంటుగా టాయిలెట్ వెళ్లాలంటే మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెం టనే అక్కడ ఉన్న మరుగుదొడ్లను రీ ఓపెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటీవల గూడూరు పట్టణంలో గ్యాస్ పైప్ లైన్ కొరకు రోడ్లు ధ్వంసం చేస్తున్నారని, మున్సిపల్ ఏఈలు కానీ ఫిట్టర్లు కానీ దగ్గర లేకుండానే ఏజిపి కంపెనీ వారు రోడ్లు ఇష్టారీతిన పగల కొడుతుండడంతో మంచినీటి పైపులైన్లు పగిలి కొళాయిలలో మురికి నీరు ప్రవహిస్తూ ఉన్నాయన్నారు. ఈ కలుషి తం నీరు వలన ప్రజలు పలు అంటు రోగాల బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని , వెంటనే ఈ రోడ్లన్నీ ప్యాచ్ వర్క్ పూర్తి చేయించాలన్నా రు. ఈ విషయాలన్నీ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అయిన ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లామని, ఆర్డీఓ మున్సి పల్ అధికారులతో సమావేశం నిర్వ హించి ఈ సమస్యలన్ని టిని త్వరగా పరిష్క రిస్తామని హామీ ఇచ్చా రని వీటిని పరిష్కరించన ట్లయితే ప్రజలతో కలసి ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.

క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి

విశాలాంధ్ర- బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని విద్యార్థుల విద్యా సామర్థ్యాలను క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని విద్యాశాఖ అధికారు లు కే.రవీంద్రనాథ్, ఏ ముని సుబ్రహ్మణ్యం, లు పేర్కొన్నారు శ్రీకాళ హస్తి డిగ్రీ కాలేజీ లో సోమవారం విద్య ప్రగతి సర్వేపై శిక్షణా తరగ తులు నిర్వహించారు. క్షేత్రస్థాయి సర్వేకు కాళహస్తి డిగ్రీ కాలేజ్ విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ తరగతులు నిర్వహించి వారికి మండలంలో 33 పాఠశాలలో విద్యను అభ్యసి స్తున్న 3,6,9, తరగ తుల విద్యార్థుల విద్యాసామర్థ్యాలు గుర్తించి.3 తేదీ నాటికి నివేది కలు అందించే విధంగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు వారితో మాట్లాడుతూ రాష్ట్ర విద్య ప్రగతి చేరుకునే సర్వే ద్వారా దోహదపడే విధంగా పాఠశాలల్లో విద్య నాణ్యతను అంచనా వేయడానికి సర్వేలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వం మరియు ప్రైవేట్ సంస్థలు సర్వేలు నిర్వహిస్తాయి మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తాయి. ఈ సర్వేలు మరియు విలువైన సమాచారంతో పాఠశాలలు అభివృద్ధి చెందాల్సిన ప్రాంతాలను గుర్తించడంలో సహాయపడతాయి మరి యు విధాన రూపకర్తలు మరియు అధికారులకు విలువైన అంతర్గత సమాచారం అందిస్తాయన్నారు.

తాజుద్దీన్‌కు ఎస్పీ సన్మానం

విశాలాంధ్ర - గూడూరు : జాతీయ స్థాయి ఐకానిక్ పీస్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఢిల్లీలో డాక్టరేట్ అందుకున్న డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్‌ని తిరుపతిలో సోమవారం జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి నిత్యం సేవా కార్యక్రమాలను చేస్తున్న తాజుద్దీన్ కు ఐకాన్ పీస్ కౌన్సిల్ డాక్టరేట్ ప్రదానం చేయడం హర్షణీయ మన్నా రు. అనంతరం తాజుద్దీన్ కు శాలువా కప్పి సన్మానించారు.

ఉచిత మెగా వైద్య శిబిరం



విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు-2023 లను పురస్కరించుకుని సోమవారం నాడు స్థానిక సాయు ధ దళం కార్యాలయం నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి ప్రారంభించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీసు అధికా రులతో కలిసి షుగర్, బిపి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం నిత్యం విధి నిర్వహణలో ఎంతో మానసిక, శారీరక ఒత్తిడికి గురయ్యే పోలీస్ సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు-2023 లలో భాగంగా ఉచితంగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, సాయుధ దళం లక్ష్మీ నారాయణ రెడ్డి, తిరుపతి జిల్లా యూనిట్ డాక్టర్ మాధురి, డిఎస్పీలు గిరిధర ఎస్పి, సురేంద్ర రెడ్డి తిరుపతి, యశ్వంత్ చంద్రగిరి, కాటమ రాజు దిశ, నరసప్ప ట్రాఫిక్, రవికుమార్ క్రైమ్, రవీంద్రారెడ్డి ఏఆర్ అడ్మిన్, చంద్రశేఖర్ ఏఆర్ డి.ఎస్.డబ్ల్యు, చిరంజీవులు హెూం గార్డ్స్, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

త్వరలో కాలంగి రిజర్వాయర్ గేట్లు మరమత్తు పనులు

సత్యవేడు ఇరిగేషన్ డిఈ ఆదినారాయణ నాయుడు

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం మండలంలో మరమ్మతుకు గురైన కాలంగి రిజర్వాయర్ గేట్లను త్వరలోనే బాగు చేయడం జరుగుతుందని సత్యవేడు ఇరిగేషన్ డివిజనల్ ఇంజనీర్ ఆదినారాయణ నాయుడు చెప్పారు.సోమవారం ఆయన మాట్లాడుతూ కాలంగి రిజర్వాయర్ గేట్లను మరమ్మతు చేయడానికి గాను 15 లక్షల రూపాయలు అవసరం అవుతుంది అన్నారు.ఈ మేరకు ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపడం జరిగింది అన్నారు. త్వరలోనే నిధులు కూడా విడుదల అయ్యే అవకాశాలు ఉందన్నారు. ఇదేగాక కాలంగి రిజర్వాయర్ నిర్వహణ కోసం 10 లక్షల రూపాయలు ఇప్పటికే మంజూరు అయినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టి పెండింగ్లో వద్ద చెరువు పనులను పూర్తి చేయించడానికి చట్ట పరంగా ముందుకు వెళ్తామన్నారు.ఇప్పటికే దీని సంబంధించి నోటీసులు కూడా జారీ చేశామన్నారు.మండలంలో పలు చెరువుల్లో మట్టి తవ్వి తరలించడానికి ఇరిగేషన్ శాఖ ప్రతిపాదనలు పంపిన ప్రస్తుతం పడుతున్న వర్షాలకు మట్టి తరలింపు సాధ్యం కాదన్నారు. నియమ నిబంధనలకు లోపడే చెరువులో మట్టి తవ్వకాలకు అనుమతి ఇస్తామన్నారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ బాబు ఉన్నారు.

చేపలపల్లి సేవలు స్ఫూర్తిదాయకం

ఎస్కేఆర్ కళాశాల ప్రిన్సిపల్

విశాలాంధ్ర - గూడూరు : ఎన్ఆర్ఐ చేపలపల్లి సప్తగిరి సేవలు స్ఫూర్తిదాయకమని గూడూ రు ఎస్కేఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం గూడూరు రెండవ పట్టణంలోని ఎస్కేఆర్ కళాశాలలో ఈ ఏడాది నూతనంగా 150 మంది విద్యార్థులకు ఎన్ఆర్ఐ సప్తగిరి చేపలపల్లి దాతృత్వంతో సమ దుస్తులను పంపిణీ చేశారు. రూ. 60వేలు ఖర్చుచేసి ప్రభుత్వ కళాశాలలో విద్య నభ్యసించే విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు ధీటు గా ఉండాలనే ఉద్దేశ్యంతో సమ దుస్తులు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఎన్ఆర్ఐ సప్తగిరి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్న తంగా ఎదగాలన్నారు. పుట్టిన ఊరికి, తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. ఉన్నతంగా ఎదిగిన తర్వాత ప్రభుత్వ కళాశాలలు, స్కూళ్లలో చదువుకునే పేద విద్యా ర్థులకు చేయూతనివ్వాలని సూచించారు. అనంతరం డాక్టర్ పి.నారాయణ చేతుల మీదుగా 150 మంది విద్యార్థులకు సమ దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తుడా వెంచర్‌లో ఆక్రమణదారులు

- తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు
- ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించిన వైనం
- ప్లాట్లు కొనుగోలుదారులు అధైర్యపడకండి
- తుడా వీసీ హరికృష్ణ వెల్లడి



విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం గ్రామ పరిధిలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) విక్రయించిన ప్లాట్ కొనుగోలుదారులు అధైర్య పడాల్సిన అవసరంలేదని వీసీ హరికృష్ణ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకే తుడా అభివృద్ధి చేసిన స్థలంలో లే ఔట్ వేసి ప్లాట్లు విక్రయిం చామని తెలిపారు. బాధితులకు పరిహారం చెల్లించి భూసేకరణ ప్రక్రియ ద్వారా భూములను స్వాధీనం చేసుకున్నామన్నారు. సోమవారం తుడా కార్యాలయంలో ఉపాధ్యక్షులు(వీసీ) హరికృష్ణ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ.. వేదాంతపురం గ్రామ పరిధిలోని తుడా లే ఔట్ లో ఆదివారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా చొరబడటమే కాకుండా ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారన్నారు. వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు వీసీ తెలియజేశారు. వేదాంతపురం గ్రామ పరిధిలోని తుడా స్థలంకు సంబంధించి వివరాలను వెల్లడించారు. వేదాంతపురం సర్వే నెం. 196, 202, 203, 204లో 25.22 ఎకరాల భూమిని 1992లో ప్రభుత్వ నిబంధనల మేరకు తుడా భూ సేకరణ పద్ధతి ద్వారా కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ కేటాయింపును సవాల్ చేస్తూ గతంలో హైకోర్టు లో సి.శంకర్ రెడ్డి, ఇ.పుల్లారెడ్డి ఇతరు లు రిట్ పిటిషన్లు దాఖలు చేయగా, వాస్తవిక పరిస్థి తుల ఆధారంగా కోర్టు పిటిషన్లను కొట్టివేసిం దన్నారు. ఇలా పలుమార్లు పిటిషన్లు దాఖలు చేశారని గుర్తు చేశారు. 2007 లో సుప్రీం కోర్టు లో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయగా.. అక్కడ కూడా తుడా కు అనుకూలంగా అప్పీల్ ను కొట్టివేసినట్లు వివరించారు. 2020లో శంకర్ రెడ్డి కొడుకు వంశీ వర్ధన్ రెడ్డి రిట్ పిటీషన్ దాఖలు చేయగా సర్వే నంబర్ 203 లో 0.50 సెంట్లు స్థలంలో జోక్యం చేసుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు, ఆ తరువాత 2023 లో పిటిషన్ కొట్టివేసిం దన్నారు. ఆ తరువాత కూడా కోర్టు అప్పీల్ కు అవకాశం ఇచ్చిన ప్పటికీ ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేదన్నారు. రెండు దశల్లో చేపట్టిన భూసేకరణ ప్రక్రియలో పరిహారాన్ని బాధి తుల బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేసినట్లు వివరించారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

ఎంసెట్ మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలి

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి

విశాలాంధ్ర - తిరుపతి : ఇంజ నీరింగ్ బీటెక్ కోర్సులో మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని ఈరో జు సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ బాలాజీకి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండి చలపతి మాట్లాడుతూ బీటెక్ ఇంజనీరింగ్ కోర్సులకు సంబంధించి ఈ విద్యా సంవత్సరం మొదటి రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహించారు అందులో కేవలం 60 శాతం సీట్లు మాత్రమే భర్తీ కావడం జరిగిందని పేర్కొన్నారు మిగతా 40 శాతం సీట్లు మిగిలి ఉన్నాయని తెలిపారు.. కొంతమంది విద్యార్థులు రెండవ కౌన్సిలింగ్లో సీటు వచ్చిన వారికి నచ్చని కళాశాలలో సీటు రావడంతో మూడవ కౌన్సిలింగ్ కోసం చాలా మంది విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40% సీట్లు ఖాళీగా ఉన్నా కూడా మూడవ కౌన్సిలింగ్ నిర్వహిం చకుండా స్పాట్ పేమెంట్ ద్వారా సీట్లను భర్తీ చేయాలని చూస్తుందని పేర్కొన్నారు దీనివల్ల ఒక విద్యార్థి సంవత్సరానికి రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయల వరకు చెల్లించి సీటు కొనుక్కోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు పేద మధ్యతరగతి చదువుతున్న విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకు దూరమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. మూడవ విడత కౌన్సిలింగ్ ప్రభుత్వం నిర్వహించక పోవడం తో పేద విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్రం లో కొన్ని జిల్లాలో ఇంజనీ రింగ్ సీట్లు పొందలేక విద్యార్థులు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నారని తల్లితండ్రులు చాలా ఆవేదనకు గురవుతున్నారన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఏమో విద్యకు పెద్దపీట వేస్తానని గొప్పలు చెప్తా ఉంది కానీ ఆచరణలో మాత్రం విద్య పేరుతో భయంకరమైన దోపిడీ చేస్తుందని తెలిపారు... తక్షణమే విద్యార్థుల భవిష్యత్తును ఆలోచించి బిటెక్ ఇంజనీరింగ్ విద్యార్థులకు మూడవ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సుందర్ రాజు జిల్లా ఉపాధ్యక్షులు ఓం రాజ్, హరి కృష్ణ, సురేష్, సూరి పాల్గొన్నారు.

జగన్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందాం: బియ్యపు పవిత్ర



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఆ పార్టీ నాయకురాలు బియ్యపు పవిత్ర కోరారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పేడు మండల నాయకులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు పవిత్ర మాట్లాడుతూ... రాష్ట్రాన్ని ప్రగతివై పుకు పరుగులు తీస్తున్న జగన్మోహన్ రెడ్డి అవసరం ఉందన్నారు. నవరత్నాల ద్వారా ఎన్నో పథకా లను జగనన్న ప్రజలకు అందజేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు వెళ్లి జగనన్న ఆవశ్యకతను వివరించి వైసీపీని గెలిపించాలని కోరారు. కొన్ని టీవీ చానళ్లు ఏదో మాట్లాడతాయని... వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. జగనన్న ఏం చేస్తున్నారో ప్రజలకు చెబితే చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంఛార్జి గునేరి కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ తిరుమలయ్య, వైస్ ఎంపిపి జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ యాదవ్, మండల వైసీపీ అధ్యక్షులు రమణయ్య యాదవ్, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శివయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞానగిరి ఆధునీకరణ పనులు పరిశీలన



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుని ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి పట్టణంలోని విజ్ఞానగిరిపై వెలసిన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆధునీకరణ పనులను సోమవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. మహా మండపం నిర్మాణం, భూసేకరణ పనులను త్వరగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సుమారు రూ.3కోట్లతో ఈ పనులు చేపట్టినట్లు ఈ సందర్భంగా అంజూరు శ్రీనివాసులు చెప్పారు. మొత్తం 83 పిల్లర్స్ కు గాను 33 పిల్లర్స్ వేసే పనులను చేపట్టారన్నారు. అవసరమైన మెటీరియల్, కార్మికులు పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా కళ్యాణ కట్ట కూడా విజ్ఞానగిరి పైన ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఆడితిక బ్రహ్మోత్సవాలు లోపల పనులను పూర్తి చేసే విధంగా కాంట్రాక్టురుకు సూచించారు. మహా మండపం నిర్మాణంలో భాగంగా తొలగించాల్సిన ఇళ్లకు సంబంధించి ఆయా యాజమానులతో చర్చించి వారికి తగిన పరిహారం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ నూక రత్నం, ఏఈ పవన్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్ గుమ్మడి బాలకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగంగమ్మ వెండి కవచానికి రూ.50వేలు విరాళం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం బహదూర్ పేట తెట్టు వద్ద వెలసి ఉన్న నల్ల గంగమ్మ అమ్మవారి వెండి కవచం తయారీకి భాస్కరపేటకు చెందిన చంద్రయ్య కుమారుడు సజ్జా అవినాష్ అనే భక్తుడు సోమవారం రూ.50,105లు విరాళంగా అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుల కంఠా రమేష్ ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నారాయణ, అనిల్, యాదగిరి, సుధాకర్, పూజారి గుణ, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

అల్లరి వ్యక్తులకు కఠిన చర్యలు తప్పవు



విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న బాలికల భద్రత కోసం ఎస్ఐ వెంకట నరసింహం సోమవారం భద్రత చర్యలు చేపట్టారు. ప్రతి దినం సాయంత్ర సమయంలో విద్యార్థులు పాఠశాల సమయం ముగించుకొని బయటకు వచ్చే వేళలో అల్లరి మొగల ప్రభావంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్న సమాచారం పోలీసులకు తల్లిదండ్రులు ఇవ్వడంతో పోలీస్ సిబ్బంది గణపతి నాయుడు పాఠశాల వేళలో అల్లరి మూక వ్యక్తులకు అవగాహన కల్పిం చారు. విద్యార్థులు భవిష్యత్ నాశనం చేయడానికి కారకులైన వ్యక్తులను క్రిమినల్ కేసులు కింద నమోదు చేయవలసి వస్తుందన్నారు. విద్యార్థి దశలో ఉన్న వారిపై వేధింపులకు పాల్పడకూడదని వారికి అవగాహన కల్పించారు.

నిండు గర్భిణీ హత్య

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : కట్టుకున్న వాడే కాలయముడు అయ్యాడా.వరదయ్యపాలెం మండలం బత్తుల వల్ల గ్రామంలో నిండు గర్భిణీ హత్యకు గురి అవ్వడం కలకలం రేపింది.హత్యకు గురైన పావని రక్తపు మడుగులో పడి ఉండడం స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్న పోలీసులు.సీఐ శివకు మార్ రెడ్డి, ఎస్ఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపడుతున్నారు.పావనికి ఇద్దరు పిల్లలు. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు ఉండేవని ఆ కుటుంబ కలహాల్లోనే ఈ హత్య జరిగిందా ఇతర కారణాలేవైనా ఉన్నాయా అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.ఏ బంధుత్వం లేకపో యినా కాటయ్య అనే వ్యక్తిని ఎనిమిది సంవత్సరాల ముందు పావని ప్రేమించి పెళ్లాడి చివరకు ఈ స్థితిలో హత్యకు గురి అవ్వడం తో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.. మృతురాలి స్వగ్రామం నాయుడుపేట మండలమని సమాచారం.

సిమెంటు పరిశ్రమ కాలుష్య కోరల్లో నుంచి మా గ్రామాన్ని కాపాడండి

--- స్పందనలో జాయింట్ కలెక్టర్ బాలాజీకి తొండుగులి గ్రామస్తుల వినతి ---

విశాలాంధ్ర- సత్యవేడు : మండలంలోని తొండుకుళిలో నిర్మించిన సిమెంటు పరిశ్రమ ద్వారా వస్తున్న కాలుష్య కోరల్లో నుంచి మా గ్రామాన్ని కాపాడాలని తొడుగులు గ్రామస్తులు అధికారులకు విన్నవించారు.సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్లో జరిగిన స్పందనలో గ్రామస్థులు పలువురు జాయింట్ కలెక్టర్ బాలాజీకి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ. మదనంజేరి పంచాయతీ తొండుకుళిలో రెండేళ్ళ క్రితం సిమెంటు ఫ్యాక్టరీ ప్రారంభించారన్నారు.అప్పటి నుంచి తమ గ్రామానికి సమస్యలు మొదలైనట్లు వారు చెప్పారు.సర్వే నెంబరు 88/1 ఎ లో ఒక ఎకరా 10 సెంట్లు స్థలంలో బిఎల్ఎం విష్ణు చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ నడుస్తున్నట్టు పేర్కొన్నారు.ఈ ఫ్యాక్టరీ కి కూత వేటు దూరంలో ఆలపుగుంట చెరువు ఉందన్నారు.దీంతోపాటు కంపెనీకి 270 మీటర్ల దూరంలో తొండగులి గ్రామం ఉందన్నారు.ఈ నేపథ్యంలో కంపెనీ చుట్టూ పంట పొలాలు ఉన్నట్టు వివరించారు.అయితే సిమెంటు ఫ్యాక్టరీ నుంచి ప్రతినిత్యం వెదజల్లే కాలుష్యం వల్ల చెరువు నీళ్లు కలుషిత మవుతున్నట్టు చెప్పారు.దీంతోపాటు పంట పొలాలపై కాలుష్యం పెరిగిపోవడంతో రైతులు పంటలను సాగు చేసుకోలేక ఇబ్బందులు పడుతున్నట్టు వివరిం చారు .సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి డస్ట్ గాలిలో అధికంగా రావడంతో తొండగులీ గ్రామం కాలుష్య కోరల్లో చిక్కుకున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు.దీన్ని రైతుల ప్రశ్నించడంతో కంపెనీ యాజమాన్యం తమపైకి దాడికి పూనుకున్నట్టు చెప్పారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం కూడా జరిగిందన్నారు.

ఫ్యాక్టరీ నుంచి సిమెంటు ధూళి విచ్చలవిడిగా వెదజల్లడంతో గుంటలు కలుషితమై నీరు రంగు కూడా మారి పోతున్నట్లు వివరించారు.ఈ కాలుష్యంపై యాజమా న్యాన్ని ప్రశ్నిస్తే తమపై బెదిరింపులకు పాల్పడుతు న్నారని ఆరోపించారు. ఫ్యాక్టరీని మూయించి మా గ్రామంలో వాతావ రణం,నీటి కాలుష్యం నుంచి తమకు విముక్తి కలిగించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు మునికృష్ణయ్య, కస్తూరి,మునస్వామి, మణి,సుబ్ర హ్మణ్యం, బాలాజీ,గోపి, వెంకటరామయ్య,ఉదయ్,రాజశేఖర్ సదమయ్య, లక్ష్మిపతి తదితరులు ఉన్నారు.